రేషన్‌లో సన్నబియ్యం

బీఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదలపై పేదల్లో ఆనందం

■ జిల్లాలో 1.26 లక్షల మందికి ప్రయోజనం చేకూరే అవకాశం

■ సరైన నిర్ణయమంటూ ప్రజల కితాబు

కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ) : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తున్నది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం నెరవేర్చింది. తాజాగా రూపొందించిన మ్యానిఫెస్టోలో మరో అద్భుతమైన పథకం తీసుకొచ్చింది. పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది. ఈ అంశంపై గ్రామాల్లో విస్తృతమైన చర్చ సాగుతోంది. ఇంతకాలం రేషన్ దుకాణాల్లో రూపాయికి కిలో చొప్పున ఒక్కొక్కరికీ 6 కిలోల బియ్యాన్ని కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి అందిస్తున్న విషయం విదితమే. అయితే సన్నబియ్యం సరఫరా చేయడం వల్ల పక్కదారి పట్టే అవకాశమే ఉండదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

జిల్లాలో 1.26 లక్షల కుటుంబాలకు లబ్ధి

జిల్లాలో 15 మండలాల్లో 313 రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఏడాది క్రితమే కొత్త లబ్ధిదారులకు కూడా రేషన్ కార్డులు అందించింది. ప్రస్తుతం జిల్లాలోని లబ్ధిదారులందరికీ రేషన్ సరఫరా అవుతున్నది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధిస్తే జిల్లాలో 1,26,922 కుటుంబాలకు సన్న బియ్యం అందనున్నది. కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ప్రజల్లో పూర్తి విశ్వాసం కనిపిస్తోంది.

❖ సీఎం నిర్ణయం గొప్పది

సీఎం కేసీఆర్ పేదల కోసం ఎన్నో మంచి పనులు చేసిండు. ఇప్పటిదాకా చెప్పినవన్నీ చేసి చూపించిండు. మళ్లా అధికారంలోకి రాంగనే పేదలందరికీ సన్న బియ్యం ఇస్తమని మ్యానిఫెస్టోల పెట్టిండు. ఇందుకు సంతోషంగా ఉంది. ఇప్పుడేచ్చే దొడ్డు బియ్యం సరిగా తినలేక పోతున్నం. సన్న బియ్యం ఇస్తే మాలాంటి పేదోళ్లకు ఎంతో మేలు చేసిన వారవుతారు. సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది.

- కామెర లీలాబాయి, గూడెం, చింతలమానెపల్లి

❖ మనస్ఫూర్తిగా నమ్ముతున్న

సీఎం కేసీఆర్ సార్ అడుగకున్నా అన్నీ చేస్తున్నడు. ఆయన మళ్లా గెలిస్తే రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం ఇస్తడని మనస్ఫూర్తిగా నమ్ముతున్న. మా ఊరిలో అందరికీ రేషన్ కార్డులు ఉన్నాయి. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం తీసుకోవాలంటే మళ్లా బీఆర్ఎస్‌నే గెలిపియ్యాలే. గెలిపిస్తం కూడా..

- కామెర లక్ష్మి, గూడెం, చింతలమానెపల్లి

❖ బియ్యం కొనుక్కునే బాధ తప్పుతది

రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం ఇస్తే అందరికీ పెద్ద ఖర్చు తప్పుతుంది. ఇప్పుడు సన్నబియ్యం కొనాలంటే కిలోకు రూ. 70 దాకా ఖర్చయితన్నయ్. ఇంట్లో నలుగురుంటే కనీసం రెండు కిలోల బియ్యం కొనాల్సిందే. మొన్న సీఎం కేసీఆర్ సార్ ఇక నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తమని చెప్పిండు. మస్తు సంతోషమైంది. కేసీఆర్ మళ్లా గెలిస్తే మాకు బియ్యం కొనుక్కునే బాధ తప్పుతది. ఖర్చు కూడా తగ్గుతది.

- మొర్లె అన్నరావు, భైరిగూడ, కెరమెరి

సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సమావేశానికి హాజరైన అధికారులు

■ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

■ సమస్యలుంటే దృష్టికి తీసుకురావాలి

■ కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు

ఆసిఫాబాద్, అక్టోబర్ 19 : ఎన్నికల నేపథ్యంలో సెక్టార్ అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి సెక్టార్ అధికారులతో ఈవీఎం, వీవీ ప్యాట్లపై 2వ రోజు సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని, సెక్టార్ అధికారి తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఈవీఎం, వీవీ ప్యాట్లు, హ్యాండ్ బుక్, పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు సామాగ్రి పంపిణీ, సిబ్బంది తరలింపు, ఎన్నికల రోజు తమకు కేటాయించిన రూట్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ సీర్దార్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలో ఏవైనా సమస్యలుంటే వెంటనే రిటర్నింగ్ అధికారికి నివేదిక అందించాలని సూచించారు. ఈవీఎంలలో సమస్య తలెత్తితే రిజర్వు ఈవీఎంలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు హ్యాండ్ బుక్‌లోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, సెక్టార్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

పింఛన్.. పెంచెన్!

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో 'ఆసరా' పెంపుపై ఆనందం

వృద్ధులు, కార్మికులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల హర్షాతిరేకాలు

వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బీడీ, కల్లుగీత కార్మికులు పింఛన్‌పైనే ఆధారపడే బతుకుతున్నరు. ఇలాంటి వారి కోసం బీఆర్ఎస్ పార్టీ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌ను రూ.5 వేలు, దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్‌ను రూ.6 వేలకు పెంచామని మ్యానిఫెస్టోలో పేర్కొంది. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం రూ.3,016 చేసి రానున్న ఐదేళ్లలో పెడాదికి రూ.500 పెంచుకుంటూ రూ.5,016 చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. ఈ నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. బీజేపీ పాలిత గుజరాత్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో.. కాంగ్రెస్ పాలిత రాజస్థాన్ రాష్ట్రాల్లో కేవలం రూ.1000 పింఛన్ ఇస్తుంటే ఒక్క తెలంగాణలోనే రూ.2,016 ఇస్తుండడం గొప్ప విషయం అంటున్నారు. రూ.2,016 ఇచ్చేది కేసీఆరేనని, అధికారంలోకి వస్తే కచ్చితంగా రూ.5 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తారని భీమా వ్యక్తం చేస్తున్నారు. ఉచితాలు ఎందుకు అని ప్రశ్నించేటోళ్లు ఒక్క సారి ఆ పింఛన్‌నే నమ్ముకొని బతుకుతున్న వారిని చూడాలంటున్నారు.

- మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

❖ ఇంటికి పెద్దన్నలా..

లోకేశ్వరం, ఆగస్టు 19 : పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే తొలుత ఆసరా పెన్షన్ పెంచనున్నట్లు కేసీఆర్ తెలపడం ఆనందంగా ఉంది. ఇప్పటివరకు మహిళలకు పెద్దన్నలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. అందులో భాగంగా ఆసరా పెన్షన్ పెంచడంపై రుణపడి ఉంటా.

- జాదవ్ స్వప్న, రాయపూర్ కాండ్లి

❖ భరోసా కలిగింది..

సోన్, అక్టోబర్ 19 : ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2,016కు పెంచి మాలాంటి గరీబోళ్లను ఆదుకుంటున్నడు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత మళ్లీ మరో వెయ్యి పెంచి రూ.3,016 చేయనున్నట్లు చెప్పడంతో సంతోషం కలిగింది. యేటా రూ. 500 పెంచుతూ రూ.5 వేల వరకు చేస్తాననడంతో మాలాంటి మధ్య తరగతి కుటుంబాలకు భరోసా ఇచ్చినట్లయింది.

- జంబుగ హంస, సోన్

❖ గిసొంటి సీఎం ఉండాలె..

కాసిపేట, అక్టోబర్ 19 : తెలంగాణ రాకముందు పింఛన్ రూ. 200లే ఇచ్చేటోళ్లు. గా పైసలు కూడా ఎప్పుడచ్చేవో తెలిసేది కాదు. మస్తు తిప్పలపడేటోళ్లు. కానీ తెలంగాణ వచ్చి కేసీఆర్ ముఖ్యమంత్రి అయినంక పింఛన్‌ను మస్తు పెంచిండు. మునలోళ్లను కడుపుల పెట్టుకొని చూస్కుంటున్నడు. గిసొంటి సీఎం మాకు ఎప్పటికీ కావాలె.. ఇంకెవ్వరినీ దగ్గరికి కూడా రానీయం.

- బద్ది కిష్టమ్మ, కాసిపేట

❖ మమ్ముల ఆదుకుంటుండు

కాసిపేట, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ మాకు పెద్ద కొడుకోలె అయ్యిండు. పింఛన్‌తో మమ్ముల ఆదుకుంటున్నడు. మళ్లా అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ. 5016 చేస్తమని చెప్పిండు. ఇంత మంచి మాట చెప్పినందుకు సంతోషంగా ఉంది. ఎలాగైనా మళ్లా కేసీఆర్ గెలుస్తడు. ఆయన మాట ఇస్తే అంతే.. కచ్చితంగా చేసి తీరుతడు. గిసొంటి సర్కారు ఉన్నంత కాలం పేదలకు మేలైతది.

- కొండ రాజమ్మ, కాసిపేట

❖ ఆర్థిక భారం తగ్గుతది..

ఇచ్చోడ, అక్టోబర్ 19 : నా అసోంటి ముసలివాళ్లు వయసు పెరగడంతో ఎటువంటి పనిచేయ కుంట ఇంటికాడ ఉండడంతో పాటు వృద్ధాప్యంలో వ్యాధుల బారిన పడుతున్నారు. దీనికి మెడికల్ ఖర్చు బాగా అవుతున్నది. గత ప్రభుత్వాలు తక్కువ పింఛన్లు అందించాయి. ఇవి ఎటు సరిపోలేదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.2,016 నుంచి దశలవారీగా రూ.5,016 పెంచుతామని ప్రకటించడం సంతోషం. మా సోంటి ముసలివాళ్లకు ఆర్థిక భారం తగ్గుతది.

- బొట్టు రాములు, వృద్ధుడు, సిరికొండ

❖ మద్దతుగా ఉంటం..

గుడిహత్నూర్, అక్టోబర్ 19 : తెలంగాణ వృద్ధులకు కేసీఆర్ దేవుడులాంటివాడు. మేము బతికున్న రోజులు మరచిపోలేం. రూ.200 నుంచి పింఛన్ ఇచ్చేవారు. ఆ డబ్బులు సరిపోయేవికావు. ఇప్పుడు కేసీఆర్ సల్లంగుండా నెలకు రూ.2016 ఇస్తున్నడు. ఆ డబ్బుతో ఆరోగ్యం బాగా లేకుంటే వైద్యం కోసం ఖర్చు చేస్తున్నా. ఆనందంగా గడుపుతున్నా. కేసీఆర్ మళ్లీ సీఎంగా చూడాలని ఉంది. వృద్ధులందరం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకుంటాం.

- చట్ల లింగమ్మ, గుడిహత్నూర్

❖ మళ్లా గెలిచేది బీఆర్ఎస్ పార్టే

పెంచికల్ పేట్, అక్టోబర్ 19 : ఆంధ్ర పాలనలో రూ. 200 పింఛనే ఇచ్చేటోళ్లు. గా పైసలు ఎటూ సరిపోయేవి కావు. తెలంగాణ వచ్చి.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పింఛన్‌ను రూ. 2016 చేసిండు. గీ డబ్బులతో నెలకు సరిపడా సరుకులు కొనుక్కుంటున్నం. మళ్లచ్చే ఎన్నికల్లో గెలిస్తే పింఛన్‌ను రూ. 5016కు పెంచతమని మ్యానిఫెస్టోలో ప్రకటించిన్రు. ఇంటసు సంతోషంగా ఉంది. అచ్చి వర్షాల బాగ కోరుతున్న బీఆర్ఎస్ సర్కార్‌ే మళ్లీ వస్తది. మేమంతా అయననే గెలిపించుకుంటం.

- చిన్నబోయిన చిన్నన్న, ఎల్లూర్

❖ పింఛన్ పెంపు హర్షనీయం

కడెం, అక్టోబర్ 19 : మాది కడెం మండలంలోని కొత్తమద్దిపడగ. నా భర్త మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందిండు. నాకు ముగ్గురు పిల్లలు. ఒకరికి పెళ్లి చేసిన. మరో ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటూ వారిని చదివిస్తూ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా. నాకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 2వేల వితంతు పెన్షన్ వస్తోంది. కూలీతో నా కుటుంబానికి ఆసరా అవుతున్నాయి. మ్యానిఫెస్టోలో రూ.3 వేలు ఇస్తామని ప్రకటించడంతో మాలాంటి కుటుంబాలకు ఆసరాగా ఉంటుంది.

- తాటికంటి లక్ష్మి, కొత్తమద్దిపడగ, కడెం

చేజారినట్లేనా?

పొత్తులో భాగంగా సీపీఐకి చెన్నూర్ సీటు కేటాయించనున్న కాంగ్రెస్

■ ఓటమి భయంతో పోటీకి భయపడుతున్న ప్రతిపక్షాలు

■ బీజేపీ నుంచి పోటీకి గడ్డం వివేక్ నిరాసక్తత

■ కారు జోరుకు ఢీలా పడుతున్న కాంగ్రెస్, బీజేపీ

మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ చేయి జారిపోయిందా.. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ చేతులు ఎత్తేసిందా.. అంటే అవుననే అంటున్నాయి తాజా పరిణామాలు. చెన్నూర్‌లో ఏం చేసినా గెలువలే మని బీఆర్ఎస్ పార్టీని, బాల్క సుమన్‌ని తట్టుకోవడం కష్టమని పోటీ చేయకుండా కాంగ్రెస్ తెలివిగా తప్పించుకుంటోంది. పొత్తుల పేరిట సీపీఐకి టికెట్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. కాస్తో.. కూస్తో పోటీ ఇస్తోందనుకున్న కాంగ్రెస్ పోటీ నుంచి తప్పుకోనుండడం చర్చనీయాంశంగా మారింది. మరో వైపు నియోజకవర్గంలో బీజేపీ పార్టీ పత్తా లేకుండా పోయింది. ఆ పార్టీ నుంచి పోటీ చేస్తానుకున్న మాజీ ఎంపీ గడ్డం వినోద్ పోటీకి నిరాసక్తత చూపుతున్నారు. పార్టీకి నియోజకవర్గంలో ఓటు బ్యాంక్ లేకపోవడం, గతంలో వివేక్ ఎక్కడ పర్యటించినా జనం నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయన వెనక్కు దుగు వేస్తున్నారని సన్నిహితులు చెప్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ బీఆర్ఎస్ గెలుపు ఖాయంగా కనిపిస్తోంది.

అయ్యో పాపం ఆ నేతలు..

పొత్తులో భాగంగా చెన్నూర్ టికెట్ సీపీఐకి ఇస్తారనే ప్రచారంతో కాంగ్రెస్ టికెట్ వస్తోందని ఆశించిన ఆ పార్టీ నాయకులు భంగపడ్డారు. ఈ మధ్య పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ మంత్రి బోడ జనార్దన్‌ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ముందు నుంచి టికెట్ తమకే వస్తోందని చెప్పుకుంటూ తిరిగిన డాక్టర్ రాజా రమేష్, కాంటిండ్ర రాధిక బయటికి వచ్చే పరిస్థితి లేదు. మొత్తం 13 మంది ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు సీపీఐకి ఇస్తారనడంతో వారంతా కాంగ్రెస్‌లో ఉండలేని పరిస్థితి. ఒక వేళ ఉన్న ఏ మాత్రం సహకరిస్తారన్నది సందేహంగా మారింది. ఇప్పటికే ఎవరికీ వారు మేము అంటే మేము అని పోటీ పడుతూ వచ్చిన నాయకులు, అందరూ ఒక్క తాటి మీదకు వచ్చి ఇంకొకరికి సపోర్ట్ చేయడం అనేది జరిగేలా లేదు.

సీపీఐకి అంత లేదు..

ఈ నియోజకవర్గంలో సీపీఐ అసలు లేనే లేదు. అసలే అభ్యర్థి కూడా లేరు. బెల్లంపల్లి నుంచి ఓ నాయకుడిని ఆరువు తెచ్చి ఇక్కడ పోటీ చేయించనున్నారు. పొత్తులో భాగంగా ఎక్కడో ఒక దగ్గర టికెట్ ఇవ్వాలి కాబట్టి చెన్నూర్ ఇచ్చి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. కానీ.. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ ఇతర నాయకుల సపోర్ట్ లేకుంటే కనీసం డిపాజిట్ కూడా దక్కే పరిస్థితి లేదు. వాస్తవానికి సీపీఐ బెల్లంపల్లి టికెట్ అడిగినట్లు తెలిసింది. కానీ.. అక్కడ కాకుండా ఏ మాత్రం లెక్క పార్టీల ప్రభావం లేని చెన్నూర్‌లో టికెట్ ఇచ్చారు. సరైన అభ్యర్థి లేక బెల్లంపల్లి నుంచి పోటీ చేయాలనుకున్న రేగుంట చంద్రశేఖర్‌ని ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దింపనున్నారు. అలా చేస్తే స్థానికేతరుడైన ఆయన్ని ఎవరూ పట్టించుకునే పరిస్థితులు కనిపించడం లేదు.

కారు జోరు.. ప్రతిపక్షాల బేజారు..

ప్రతిపక్షాల పరిస్థితి ఇలా ఉంటే ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బాల్క సుమన్ దూసుకుపోతున్నారు. ఇప్పటికే మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు వచ్చారు. చెన్నూర్, మంద మర్రి, రామకృష్ణాపూర్‌లో విస్తృతంగా పర్యటించి వెళ్లారు. త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రానున్నారు. కానీ.. ప్రతిపక్షాలు మాత్రం ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. ఇలా ప్రచారంలో కారు జోరుగా దూసుకుపోతుంటే, ఏం చేయాలో తెలియక ప్రతిపక్షాలు బేజారు అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఎన్నికల్లో చెన్నూర్‌లో బీఆర్ఎస్ గెలవడం పక్కా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. సౌంబార్ సరస్సు ఏ రాష్ట్రంలో ఉన్నది?
2. ఉర్దూ కాకుండా మిగిలిన భారతీయ భాషలకు మూల లిపి ఏది?
3. నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయుడు ఎవరు?

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Hotel

Ex : Hot

చప్పట్లు చప్పట్లు

Little Miss Muffet
Sat on a tuffet,
Eating her curds and whey;
Along came a spider,
Who sat down beside her
And frightened Miss
Muffet away

చేసిన సాయం

కనిపించిన వారికల్లా గొప్పగా చెప్పుకొనేవాడు. తన మిత్రుడైన చంద్రయ్య ఒక రోజు రామయ్య ఇంటికి వచ్చాడు. ''రామయ్యా! ఈ మండలం మొత్తం నీ పేరు మార్మోగుతున్నది! అవసరం ఉన్న వారికి వడ్డీలేకుండానే డబ్బులు ఇస్తున్నావట!'' అన్నాడు. ''అవును మరి. సీతాపురం ధర్మయ్యలా నేను వడ్డీ వ్యాపారం చేయడం లేదు కదా! అతను వడ్డీ వ్యాపారంలో బాగా సంపాదిస్తున్నాడని అందరూ చెప్పుకొంటుంటారు. అలాగే, ఏదైనా వస్తువును తనఖా పెట్టుకోనిదే నయా పైసా కూడా ఇవ్వడట కదా!?'' అన్నాడు రామయ్య. ''ఆయన గురించి తెలియని వారు అలాగే అనుకుంటారు. నిజానికి ధర్మయ్య వస్తువులను తాకట్టు పెట్టుకుని ధనం సహాయం చేసేది.. తీసుకున్న వాళ్లు ఎగ్గొట్టకుండా ఉండటానికే! అసలుతోపాటు వడ్డీ ముట్టిన తరువాత.. అప్పు తీసుకున్నవారి ఇంట్లో ఏదైనా వేడుక జరిగితే, ధర్మయ్య తప్పక హాజరవుతాడు. వారివద్ద తీసుకున్న వడ్డీ డబ్బు మొత్తాన్నీ, తిరిగి వారికే కానుకగా ఇస్తుంటాడు'' అంటూ ధర్మయ్య మంచితనం గురించి అసలు విషయం చెప్పాడు చంద్రయ్య. ''అయ్యో! ఈ విషయం నాకు తెలియదు'' అన్నాడు రామయ్య. ''ధర్మయ్య చేస్తున్న సాయం మూడో కంటికి తెలియదు. నువ్వు కూడా ప్రజలను అవసరానికి ఆర్థికంగా ఆదుకున్నా.. గొప్పగా ఊరంతా ప్రచారం చేసుకుంటున్నావు. ఇది మంచి పద్ధతి కాదు!'' అంటూ చంద్రయ్య హితవు చెప్పాడు. ''చంద్రయ్యా! నా తప్పు తెలుసుకున్నాను. ఇక మీదట ఎప్పుడూ అలా చేయను'' అన్నాడు రామయ్య.

నీతి : కుడి చేతితో చేసిన సాయం ఎడమ చేతికి కూడా తెలియకూడదు.

• యు.విజయశేఖర రెడ్డి

కథ

పదప్రహేళిక

ACROSS : 1. ఖగోళ శాస్త్రవేత్త, 3. ఆకాశగంగ, 5. ఆర్యభట్ట

DOWN : 1. ఖగోళ శాస్త్రం, 2. ఉల్కాపాతం

URSE

RANGE

బొమ్మల ఆధారంగా బొమ్మలపై పూలింపండి

పూరింపండి

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం.
మా చిరునామా: zindagi@ntnews.com

జి. వినయ్, హవేలీ ఘనపూర్

చిట్టి స్వాంత్

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి

జతచేయండి